క్లుప్తంగా

దౌర్జన్యానికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోండి

సీపీఎం పశ్చిమ నగర కమిటీ



భవానీపురం(విజయవాడపశ్చిమ): కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పశ్చిమ మండలంలోని పోలింగ్ స్టేషన్లలో టీడీపీ నాయకుల దౌర్జన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భవానీపురంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి బీ సత్యబాబు మాట్లాడుతూ టీడీపీ నాయకుడు బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పోలింగ్ స్టేషన్లలోకి చొరబడి అక్కడ ఉన్న ఏజంట్లను, నిర్వహణ అధికారులను బెదిరించి దొంగ ఓట్లు వేసుకునేందుకు ప్రయత్నాలు చేశాడని తెలిపారు. గాంధీజీ హైస్కూల్‌లో 83, 83ఎ, 86, 87, 88 పోలింగ్ బూత్‌లలోకి వెంకన్న, దూండీ రాకేష్, ఎంఎస్ బేగ్, ఫతావుల్లా, మరో పది మంది విధుల్లో ఉన్న టూ టౌన్ సీఐ ఎంతగా అడ్డుకున్నా ఆయన్ని నెట్టేసి లోపలకు చొరబడ్డారని చెప్పారు. బ్యాలెట్ పేపర్లను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారని, అధికారం మాది.. మేము చెప్పినట్లు వినాల్సిందేనని, లేదంటే ఎన్నికల తరువాత మీ సంగతి చూస్తామని హెచ్చరించారని వివరించారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో టీడీపీ నాయకులు యేదుపాటి రామయ్య, గుర్రం కొండ, వీ శ్రీనివాసరావు, ఎల్.మోహన్‌రావు తదితరులు ఆర్టీసీ ట్రైనింగ్ స్కూల్‌లో కొన్ని పోలింగ్ స్టేషన్లలోకి ప్రవేశించి ఓటర్ల జాబితాలో లేని వ్యక్తులతో కూడా ఓటు వేయించాలని అక్కడ సిబ్బందిని బెదిరించారని తెలిపారు.

ముగిసిన ఉత్సవాలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): భీమనవారిపేటలోని శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మహాశివరాత్రి మహోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. శుక్రవారం యాగశాలలో ఆలయ అర్చకులు పూర్ణాహుతి జరిపించారు. అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పవన్‌కుమార్ శర్మలు ఆది దంపతులకు పూజలు నిర్వహించారు.

పారిశ్రామికాభివృద్ధికి కేటాయింపులు పెంచాలి



భవానీపురం(విజయవాడ పశ్చిమ): రాష్ట్ర బడ్జెట్‌లో పరిశ్రమల అభివృద్ధికి కేటాయింపులు పెంచి యువతకు ఉపాధి కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవసరమైన ప్రోత్సాహకాలు బడ్జెట్‌లో లేకపోవడం సరి కాదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశ్రామిక ఉత్పాదన పెంపుదలకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్ర బడ్జెట్ రూ.3.22 లక్షల కోట్లు చూపించినా, దానిలో నూతన పరిశ్రమల స్థాపన, చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఎక్కడా కనిపించ లేదని తెలిపారు. దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలతో బడ్జెట్‌లో అవసరమైన సవరణలు చేయాలని సూచించారు.

విజ్ఞాన శాస్త్రాలపై పట్టు సాధించాలి



ప్రదర్శనలో నమూనాను వివరిస్తున్న చిన్నారి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాలపై పట్టు సాధించాలని విజయవాడ చిల్డ్రన్ స్కూల్స్ అండ్ ట్యూషన్స్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యుడు ఏ మోహన్‌రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాతబస్తీలోని కూరపాటి హైస్కూల్‌లో సైన్స్‌ఫెయిర్‌ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మోహన్‌రెడ్డి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. అనంతరం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా పలు నమూనాలను తయారు చేసి ప్రదర్శించటం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యుగంధరాచార్య మాట్లాడుతూ విద్యార్థులు వారి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి, అత్యుత్తమ ఆవిష్కరణలు తీసుకురావడానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. 85 రకాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. నర్సరీ, ఎల్‌కేజీ పిల్లలు సైతం నమూనాలను వివరించటం ఆకట్టుకుంది. పాఠశాలకార్యదర్శి కూరపాటి చంద్రశేఖరరావు విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులురూప,రమేష్,ఝాన్సీ పాల్గొన్నారు.

సృజనకు పదును పెట్టాలి..

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): యువత తమలోని సృజనకు పదును పెట్టాలని భారతీయ అసోసియేట్ ఫిజిక్స్ టీచర్ ఉపద్రష్ట లక్ష్మణసూరి అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'సైన్స్- నేషనల్ బిల్డింగ్' అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణసూరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత దేశం మధ్య సాంకేతిక అభివృద్ధి, ఆధిపత్యం, యువశక్తి వంటి అంశాల్లో పోటీ చోటు చేసుకుందన్నారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవటంలో యువత శ్రద్ధ చూపాలన్నారు. బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ పోటీలో అభివృద్ధి పర్యావరణంపై అవగాహన కల్పించారు. 'గ్లోబల్ టెక్ లీడర్‌షిప్‌లో భారతదేశం పాత్ర' అంశంపై డిబేట్ పోటీలను నిర్వహించారు. విజేతలకు కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ శరవణ కుమార్ బహుమతులను అందించారు. విభాగాధిపతి డాక్టర్ ఎస్.మహాలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణసూరి

విద్యార్థులకు ప్రశంసలు..

భవానీపురం(విజయవాడపశ్చిమ): వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్స్‌లో విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాల్లో సృజనాత్మకత వెల్లివిరిసింది. గొల్లపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యా అకాడమి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో కార్బన్ ప్యూరిఫికేషన్, సేవ్ ఎర్త్, న్యూక్లియర్ పవర్ ప్లాంట్, ఇండియాస్ ఫస్ట్ శాటిలైట్, వాటర్ రిసోర్సెస్, జీఎస్ఎల్‌వీ వంటి ప్రాజెక్ట్స్ నమూనాలను ప్రదర్శించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన విజయవాడ రైల్వే డీఎస్పీ జీ రత్నరాజు, ఏబీసీడీ సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆవుల వెంకట్రావు, అడ్వకేట్ కేజీఎస్ ప్రకాశరావు నమూనాలను తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. కార్యక్రమాన్ని డాక్టర్ అంబేడ్కర్ యువజన సంఘ కార్యవర్గ సభ్యులు రొంపిచర్ల సత్యనారాయణ, రేమల్లె గోపాలం, ఎమ్.నరసింహరాజు, డీ నాగేశ్వరరావు, స్కూల్ హెచ్ఎమ్ తరుణ్ బాబు నిర్వహించారు.



అంబేడ్కర్ విద్యా అకాడమీలో నమూనా ప్రాజెక్ట్‌లను తిలకిస్తున్న అతిథులు

దళవాయి సుబ్బరామయ్య హైస్కూల్‌లో..

విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థుల నమూనా ప్రాజెక్ట్‌లు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం మాతంగి కోటయ్య,సైన్స్ ఉపాధ్యాయులు ప్రసాద్, శివపార్వతి, నాగరాజు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

భవిష్యత్ సైన్స్‌తోనే ముడిపడి ఉంది

నేషనల్ సైన్స్ డే సందర్భంగా భవానీపురంలోని శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌కు అప్‌కాస్ట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ శరత్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో సైన్స్ ఒక భాగమైపోయిందని, భవిష్యత్ సమాజం సైన్స్‌తోనే ముడిపడి ఉందని అన్నారు. డీఎస్ఎమ్‌సీ స్కూల్ జీవశాస్త్ర ఉపాధ్యాయులు వరప్రసాద్, శ్రీచైతన్య స్కూల్స్ ఏజీఎమ్ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సత్యచిత్ర, ఆర్ఐ రామారావు, కో ఆర్డినేటర్ చక్రధర్ ప్రసాద్, డీన్ రంగారావు, సీ బ్యాచ్ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వెటర్నరీ విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

ఏపీ రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్



కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతు, కౌలు రైతు, యువజన సంఘాల ప్రతినిధులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వెటర్నరీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సమయంలో ఇచ్చే స్టైఫండ్ జనరల్ మెడిసిన్ విద్యార్థులతో సమానంగా పెంచాలని ఏపీ రైతు, కౌలురైతు, ఏఐవైఎఫ్ డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశాయి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 1500 పశువైద్య పోస్టులు, వెటర్నరీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయా సంఘాలు డిమాండ్ చేశాయి. కలెక్టరేట్ వద్ద ఏపీ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య మాట్లాడుతూ పై డిమాండ్లపై శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యాలయ అనుబంధ కాలేజీలు అయిన తిరుపతి, ప్రొద్దుటూరు, గన్నవరం, గరివిడి వెటర్నరీ కళాశాలల విద్యార్థులు ఫిబ్రవరి 3వ తేదీ నుంచి క్లాసు లు బహిష్కరించి దీక్ష చేస్తున్నారన్నారు. విద్యార్థుల సమస్యలను మంత్రులు అచ్చెన్నాయుడు, నారా లోకేష్ ,యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌ల దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామన్నారు. విద్యార్థుల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్నీడు యల్లమందరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు బుడ్డి రమేష్, ఉపాధ్యక్షుడు పెయ్యల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లంక గోవింద రాజులు, శీరం రవికుమార్, సింగంశెట్టి మోహన్ ప్రసాద్, గాడి అజయ్ కుమార్, జి.షైనీ, షేక్ నజీస్ భాను, నరేష్, కళ్యాణ్ ,స్వప్న, మేరీ, డి.రమేష్, మమత తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నగర క్రీడోత్సవ్ ప్రారంభం

విజయవాడస్పోర్ట్స్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఖేలో భారత్ నగర క్రీడోత్సవ్-2025 పోటీలు పీబీ సిద్ధార్థ కళాశాల మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. పురుషులకు వాలీబాల్, కబడ్డీ, మహిళలకు కబడ్డీ, బ్యాడ్మింటన్(డబుల్స్), షాట్ పుట్, 100 మీటర్ల రన్నింగ్ క్రీడాంశాలలో మూడు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటగోపి తెలిపారు. పీబీ సిద్ధార్థ, మహిళా సిద్ధార్థ, వీఆర్ సిద్ధార్థ, పీవీపీ సిద్ధార్థ, ఎస్ఆర్ఆర్ సీవీఆర్, నలంద డిగ్రీ, పొట్టి శ్రీరాములు, కేబీఎన్, సిద్ధార్థ హోటల్ మేనేజ్ మెంట్, ఎస్ఆర్‌కె, లయోలా కళాశాలల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు దుర్గారావు, కార్యకర్తలు చరణ్, అఖిల్, వసీం ,మురళి, ఏబీవీపీ జాతీయ మాజీ కార్యదర్శి సురేష్ ఈ పోటీలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిపుణులైన న్యాయ నిర్ణేతల సమక్షంలో అత్యంత పారదర్శకంగా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.పోటీలను ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) అనిమిని రవినాయుడు లాంఛనంగా ప్రారంభించారు.

సీసీ కెమెరాలకు రూ.2 లక్షల విరాళం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): నగరంలో కొత్తపేట పోలీసుస్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోలీసు శాఖ ఏర్పాటు చేసే సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కేబీఎన్ కళాశాల యజమాన్యం రూ.2 లక్షల విరాళాన్ని అందించింది. ఆ విరాళాన్ని కళాశాల ప్రాంగణంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వీ బాలమోహన్‌దాసు చేతుల మీదుగా వెస్ట్‌జోన్ ఏసీపీ దుర్గారావుకు శుక్రవారం అందించారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, హిందూహైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబావిజయకుమార్, ఏవో డాక్టర్ వీ నారాయణరావు, కొత్తపేట సీఐ చిన్నకొండలరావు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై ప్రజలకు అవగాహన

భవానీపురం(విజయవాడపశ్చిమ): దోమలను అరికట్టేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని 28వ డివిజన్‌లోని భానునగర్, మధురానగర్, జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో మలేరియా సిబ్బంది నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిలో ఉత్పత్తి అయిన దోమలను నివాసితులకు చూపించడమే కాకుండా, వాటిని ఎలా అరికట్టాలి అన్న అంశంపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఇంట్లో, పరిసరాల్లో ఉండే నీటి డ్రమ్ములు, తొట్టెలు వంటి చిన్నచిన్న నీటి నిల్వలను పారబోసి వాటిని శుభ్రం చేసుకుని తిరిగి పట్టుకోవాలని సూచించారు. తద్వారా దోమల కారణంగా అనారోగ్యం బారినపడకుండా తీసుకునే చర్యలను వివరించారు. మధురానగర్ బుడమేరు వద్ద మలేరియా సిబ్బంది బోట్లలో వెళ్లి కాలువ ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న వ్యర్థాలను తొలగించి, నీటిని శుభ్రపరచి సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను ట్రక్సర్ మెషీన్ సహాయంతో తొలగించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ సూర్య కుమార్ నాయక్, మలేరియా సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

కొత్త వాహన చట్టంలో భారీ జరిమానాలు

వివరాలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా సీపీ రాజశేఖరబాబు

విజయవాడస్పోర్ట్స్: ప్రభుత్వం తాజాగా సవరించిన మోటారు వాహన నూతన చట్టం ప్రకారం చట్టాన్ని ఉల్లంఘించిన వాహన చోదకులకు భారీ జరిమానాలు విధిస్తామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులు, సవరించిన జీవో 21 ప్రకారం మార్చి ఒకటో తేదీ శనివారం నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. తాజా చట్ట సవరణలో పేర్కొన్న విధంగా ఉల్లంఘనపై ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తారని వివరించారు.

జరిమానాలు ఇలా..

- హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రైడర్‌కు రూ. 1000 వెనుక కూర్చున్న వ్యక్తికి రూ. 1000
- బీమా సర్టిఫికెట్ లేకుండా వాహనం నడిపితే మొదటి సారి రూ.2,000, రెండోసారి రూ. 4,000
- లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ. 5000
- పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుండా వాహనం నడిపితే రూ. 1,500
- వాహనం డ్రైవ్ చేసేటప్పుడు చేతిలో సెల్ ఫోన్ ఉంటే మొదటిసారి రూ.1500, రెండోసారి రూ.10,000
- యూనిఫాం లేకుండా ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపితేమొదటిసారి రూ.150, రెండోసారి రూ.300
- సీట్ బెల్టు ధరించకుండా కార్లు నడిపితే రైడర్ రూ.1000, సహ ప్రయాణికుడికి రూ. 1000
- వాహనాల రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయకుండా నడిపిత మొదటిసారి రూ. 2000, రెండోసారి రూ. 5000
- అతి వేగంగా వాహనం నడిపినవారికి రూ. 1000
- ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ. 1000
- రేసింగ్ చేస్తే మొదటిసారి రూ. 5000, రెండోసారి రూ. 10,000.

నా తల్లి ఆత్మహత్యకు కమాండరే కారణం

మృతురాలి కుమార్తె భవ్య సాయిశ్రీ ఫిర్యాదు

భవానీపురం(విజయవాడపశ్చిమ): నా తల్లి కారుమూడి విజయలక్ష్మి ఆత్మహత్యకు ఆమె పని చేసే ఎన్‌సీసీ ఆఫీస్‌లో కమాండర్ ఆఫీసర్ బల్విందర్ సింగే కారణమని మృతురాలి కుమార్తె కారుమూడి భవ్య సాయిశ్రీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయవాడలోని ఎన్‌సీసీ ఆఫీస్‌లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న కారుమూడి విజయలక్ష్మి గురువారం భవానీ ద్వీపానికి వెళ్లి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న భవ్య సాయిశ్రీ శుక్రవారం విజయవాడ వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వర్క్ విషయంలో బల్విందర్ సింగ్ తన తల్లిని అరవడం, తక్కువ చేసి మాట్లాడటం, అవమానించడం వంటివి చేస్తూ మానసికంగా వేధించేవాడు. ఫోన్‌లో తనకు ఈ విషయాలు చెప్పి బాధపడేది. అతని వేధింపులు తట్టుకోలేక సూసైడ్ నోట్ రాసి చనిపోదామని అనుకునేవారు. అది నా కంట పడటంతో కౌన్సెలింగ్ ఇచ్చి ఆ ఆలోచన నుంచి తప్పించామని తెలిపింది. ఆఫీసర్ వేధింపులు మరింత ఎక్కువ కావడంతో తట్టుకోలేక నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. భవానీపురం పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు విజయవాడ వచ్చి ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపింది. తల్లి మరణానికిగల కారణాలను తెలుసుకుని న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓపెన్ ఫోరంలో దరఖాస్తుదారుల అనుమానాలు నివృత్తి

భవానీపురం(విజయవాడపశ్చిమ): నగరంలో నగరపాలక సంస్థకు చెందిన మూడు సర్కిళ్ల కార్యాలయాల్లో శుక్రవారం అసిస్టెంట్ సిటీ ప్లానర్లు టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం నిర్వహించారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం, బిల్డింగ్ పెనాల్టీ స్కీమ్ కింద దరఖాస్తు చేసుకున్నవారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సిటీ ప్లానర్ జీఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నిర్వహించే ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌లో దరఖాస్తు చేసిన యజమానుల అనుమానాలను తీరుస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది నగరవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో తిరిగి ఆక్రమణలను తొలగిస్తున్నామని చెప్పారు. పోల్స్, సెంట్రల్ డివైడర్స్‌పైన అనధికారికంగా పెట్టిన బ్యానర్స్‌ను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి రోజూ దాదాపు 15 టన్నుల వరకు నిర్మాణ వ్యర్థాలను తొలగించి ఎక్సెల్ ప్లాంట్‌కు తరలిస్తున్నామని తెలిపారు. ఓపెన్ ఫోరం కార్యక్రమంలో డెప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, మోహన్‌బాబు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసులకు ఆత్మీయ వీడ్కోలు

విజయవాడస్పోర్ట్స్: విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రాంతాల్లో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన ముగ్గురు పోలీసులకు ఎన్టీఆర్ జిల్లా అడ్మిన్ డీసీపీ కె.జి.వి.సరిత ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఏఎస్ఐలు ఎస్.ఎస్.నరసింహవర్మ, జి.నాగేశ్వరరావు, హోం గార్డ్ ఎం. విజయరాజులను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సత్కరించారు. పరిపాలన అధికారి సునీత, ఏసీపీ డి. ప్రసాదరావు, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సోమయ్య పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): రైల్వే ట్రాక్ పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటనపై విజయవాడ ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్‌పీ) కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం నగరంలోని బస్‌స్టేషన్ సమీపంలోని పూలమార్కెట్ వద్ద రైల్వే ట్రాక్ పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని రైల్వే సిబ్బంది గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతుని వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని, ఒంటిపై ముదురు నీలం రంగు టీ షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, ఇతర ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. కదులుతున్న రైలు నుంచి జారిపడి తీవ్ర గాయాలతో మృతిచెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు విజయవాడ జీఆర్‌పీ స్టేషన్‌లో గాని, 9441308541, 9440627544లకు సమాచారం అందించాల్సిందిగా పోలీసులు కోరారు.



పబ్లిక్ నోటీసు

నా క్లైంట్స్ విజయవాడ కాపురస్తులు 1.మజ్జి నరేష్ 2. మాకినేని శివశంకర్ ప్రసాద్ గురించి తప్పుడు ఆరోపణలు తో సాక్షి దినపత్రిక ది.26-02-2025 న గౌరవ జిల్లా కోర్టు లో O.S.No.143 / 2022 లో మాకు ప్రతివాదులు గా ఉండి కోర్టు సమన్లు తీసుకొని గత రెండేళ్లుగా కోర్టు లో హాజరు కానీ పాటిబండ్ల మంగమ్మ, ఆమె కుమారుడు, కుమార్తెలు కలిసి సదరు కోర్టు లో నిరూపించుకోకుండా తమ అడ్వకేట్ పోతిన వెంకట రాంబాబు గారితో పత్రికా ప్రకటన ప్రచురించబడింది. సదరు ఆస్తి విక్రయ అగ్రిమెంట్ చేసుకొని తమ దుర్బుద్ధితో రిజిస్ట్రేషన్ చేయుటకు నిరాకరించి నా క్లైంట్లను నష్టపరచడమే కాకుండా, వారిపై అవాస్తవలతో కూడిన తప్పుడు ఆరోపణలు చేసి వారి పరువుకు భంగం కలిగించినారు. నా క్లైంట్స్ పరువుకు భంగం కలిగించే దురుద్దేశంతో తప్పుడు ప్రచారం చేసి యున్నారు. తమ స్వార్థపు ప్రయోజనాల కోసం, ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలను మేము ఖండిస్తున్నాము. కావున సదరు పత్రికలో నా క్లైంట్ల గురించి సరైన ఆధారాలు లేని తప్పుడు ప్రకటనను 7 రోజుల గడువులోగా ఉపసంహరించుకుని, బహిర్గతంగా క్షమాపణలు చెప్పాలని ఈ నోటీసు ద్వారా ద్వారా తెలియపరుస్తున్నాను. లేని యెడల అసత్య ప్రకటనను ప్రచురించినందుకు మీపై పరువు నష్టం దావా వేయగలరని, దానితో పాటు మా క్లైంట్స్ ను మోసం చేసినందుకు మీపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు వెనకాడమని మీకు తెలియపరుస్తున్నాను.

ఎం. ఎస్. ఫయాజ్ షేక్, న్యాయవాది
డోర్ నెం.4-1-139, 1వ అంతస్తు, సందీప్ ప్లాజా, మిల్క్‌ప్రాజెక్ట్, కె.టి. రోడ్, విజయవాడ- 520 001.
ఫోన్ : 7075872345

పబ్లిక్ నోటీసు

నా క్లైంట్స్ విజయవాడ కాపురస్తులు 1. గుంటుపల్లి అశ్వర్ధ రామారావు 2. గుంటుపల్లి పవన్ కుమార్ 3. మాకినేని విష్ణువర్ధన్ గురించి తప్పుడు ఆరోపణలతో సాక్షి దినపత్రిక ది.26-02-2025న తమ అడ్వకేట్ పోతిన వెంకట రాంబాబు గారితో పత్రికా ప్రకటనప్రచురించబడింది. నా క్లైంట్లను నష్టపరచడమే కాకుండా, వారిపై అవాస్తవలతో కూడిన తప్పుడు ఆరోపణలు చేసి వారి పరువుకు భంగం కలిగించినారు. సదరు ఆస్తిలో కొంత భాగమును పాటిబండ్ల మంగమ్మ కుమారుడు పాటిబండ్ల సీతారామశాస్త్రి విజయవాడ విద్యాధరపురం సర్వే నెం. 18/1. 18/3 మరియు విజయవాడ విలేజ్ పోర్షన్ సర్వే నెం. 52/1, లో గల భూముల లో అతని భాగమును నా క్లైంట్స్ విష్ణువర్ధన్ గారికి Doc. No.6281/2023 మరియు నా క్లైంట్స్ గుంటుపల్లి అశ్వర్ధరామారావు, గుంటుపల్లి పవన్ గార్లకు Doc. No. 6282/2023 గా రిజిస్టర్ కాబడినవి. సదరు ఆస్తి రిజిస్ట్రేషన్ గురించి తెలిసినా, నా క్లైంట్స్ పరువు భంగం కలిగించే దురుద్దేశంతో తప్పుడు ప్రచారం చేసియున్నారు. తమ స్వార్థపు ప్రయోజనాల కోసం, ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలను మేము ఖండిస్తున్నాము. కావున సదరు పత్రికలో నా క్లైంట్ల గురించి సరైన ఆధారాలు లేని తప్పుడు ప్రకటనను 7 రోజుల గడువులోగా ఉపసంహరించుకుని, బహిర్గతంగా క్షమాపణలు చెప్పాలని ఈ నోటీసు ద్వారా తెలియపరుస్తున్నాను. లేని యెడల అసత్య ప్రకటనను ప్రచురించినందుకు మీపై పరువు నష్టం దావా వేయగలరని, దానితో పాటు మా క్లైంట్స్ ను మోసం చేసినందుకు మీపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు వెనకాడమని మీకు తెలియపరుస్తున్నాను.

నరహరిశెట్టి రోహిత్, న్యాయవాది
డోర్ నెం.1-3/25-6/1, అప్పలస్వామి క్వారీ ఫ్లాట్, విద్యాధరపురం, విజయవాడ-520001
ఫోన్: 9912433388

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, [illegible], గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయుడమైనది.

కు,

ఋణగ్రహీతల చిరునామా: శ్రీ కూర్మల శ్రీనివాస్, తండ్రి : సాంబశివరావు, డోర్ నెం. 27-40-2, గోపాల కృష్ణయ్య వీధి, వార్డు నెం. 24, లక్ష్మీ సాయి రెసిడెన్సీ దగ్గర, గవర్నర్‌పేట, విజయవాడ - 520002. వేరొక చిరునామా: శ్రీ కూర్మల శ్రీనివాస్, తండ్రి : సాంబశివరావు, డి.నెం.1-3/23-8/2, హనుమాన్ కాలనీ, విద్యాధరపురం, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, విజయవాడ - 520012. శ్రీమతి కూర్మల భారతి, భర్త : శ్రీనివాస్, డోర్ నెం. 27-40-2, గోపాల కృష్ణయ్య వీధి, వార్డు నెం.24, లక్ష్మీ సాయి రెసిడెన్సీ దగ్గర, గవర్నర్‌పేట, విజయవాడ - 520002. వేరొక చిరునామా: శ్రీమతి కూర్మల భారతి, భర్త : శ్రీనివాస్, డి.నెం. 1-3/23-8/2, హనుమాన్ కాలనీ, విద్యాధరపురం, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, విజయవాడ - 520012.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) [illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.16-05-2019న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.16-05-2019 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.36,48,136/- [illegible] + [illegible] 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

[illegible] సెక్షన్ 13(4) [illegible] రూల్ 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.31.07.2019న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.06-08-2019న (సాక్షి : విజయవాడ సిటీ ఎడిషన్(తెలుగు దినపత్రిక) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్ దినపత్రిక)) లలో రూల్ 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.16-05-2019న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

(రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1718/2013, తేది. 11.03.2013 ప్రకారం): కృష్ణాజిల్లా, విజయవాడ, విజయవాడ సబ్ రిజిస్ట్రీ పరిధిలో, విజయవాడ, విద్యాధరపురం వద్ద కొత్త అసెస్మెంట్ నెం.64[illegible], అసెస్మెంట్ నెం.6046/17, ప్లాట్ నెం.33,34, డి.నెం. 1-3-/23-8/2లో 103.00 చ॥గజాలు లేదా 86.121 చ॥మీల [illegible] శ్రీ కూర్మల శ్రీనివాస్, తండ్రి : బి. సాంబశివరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు : [illegible] దక్షిణం : [illegible] పడమర: 10.0 [illegible] ఉత్తరం : [illegible]

తేది: 25-02-2025
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, [illegible], గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయుడమైనది.

కు,

ఋణగ్రహీతల చిరునామా: మెస్సర్స్ ఎస్ ఆర్ హెర్బల్ హెయిర్ & బ్యూటీ, ప్రొప్రైటర్: కలపాల అజయ్, తండ్రి : జనార్దనరావు, డి.నెం.14-189, పోరంకి, పెనమలూరు మండలం, విజయవాడ రూరల్, ఆంధ్రప్రదేశ్ - 521137. వేరొక చిరునామా: మెస్సర్స్ ఎస్ ఆర్ హెర్బల్ హెయిర్ & బ్యూటీ, ప్రొప్రైటర్ : కలపాల అజయ్, డోర్ నెం. 59-13-2, 2వ అంతస్తు, గాయత్రి నగర్, విజయవాడ - 520008. శ్రీ కలపాల అజయ్, తండ్రి : జనార్దన రావు, డి.నెం. 71-5-4, ఫ్లాట్ నెం. 10, శ్రీ నిలయం, [illegible] - 520010.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) [illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.29-06-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.28-06-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.90,87,772.90 పై [illegible] + [illegible] 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

[illegible] సెక్షన్ 13(4) [illegible] రూల్ 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.28.10.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.31-10-2021న (వార్త : విజయవాడ ఎడిషన్(తెలుగు దినపత్రిక) మరియు ది హిందూ ఎక్స్‌ప్రెస్ : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్ దినపత్రిక)) లలో రూల్ 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.29-06-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, విజయవాడ [illegible], గొల్లపూడి సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియా, గొల్లపూడి గ్రామం, ఆర్.ఎస్.నెం. 196/1లో 143 చ॥గజాలు లేదా 119.565 చ॥మీల విస్తీర్ణంతో గల నివాస స్థలం అందు డోర్ నెం.1-84, అసెస్మెంట్ నెం.540తో అప్పై [illegible] కూడిన భవనం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.8401/2015, తేది: 23.11.2015 ప్రకారం శ్రీ కలపాల అజయ్, తండ్రి: జనార్దనరావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : [illegible] - 81 లింకులు, దక్షిణం: [illegible] గారు ఆస్తి - 96 లింకులు. పడమర: 15 [illegible] - 31 లింకులు. ఉత్తరం : [illegible] - 96 లింకులు.

పైన తెలిపిన హద్దులలో 143 చ॥గజాలు లేదా 119.565 చ॥మీల విస్తీర్ణం గల స్థలం అందు అసెస్మెంట్ నెం.540, డి.నెం.1-84తో [illegible] మరియు మొదటి అంతస్తుతో కూడిన భవనం ఆస్తి, [illegible] కూడా.

తేది: 25-02-2025
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా